# చిట్టి కథ

- జెన్



## పశ్చాత్తాపం

'కొడుకు పుట్టాడని
మురిసిపోయానే కానీ
మనిషిని కనలేదని
గుర్తించలేక పోయాను'
అత్యాచార నిందితుడి
కన్నతల్లి పశ్చాత్తాపం.



## డైరీ

తన డైరీలో ఒక పేజీని
ఖాళీగా
ఉంచుతుందామె.
'అతను మంచివాడుగా
మారిపోయాడు'
అని రాసుకునే అవకాశం
వస్తుందేమోనని.
ఇది పదకొండో డైరీ.



## ఓ నాన్నా..

కూతురిని..
మావిడాకు తోరణాలు కట్టి
అత్తింటికి తీసుకెళ్లాడు.
మళ్లీ
విడాకుల
కాగితాలతో
పుట్టింటికి
తీసుకొచ్చాడు.
కూతురి సంతోషమే
నాన్నకు ముఖ్యం.



## తృప్తి

అర్ధరాత్రి.
మెలకువ వచ్చి చూస్తే..
బొచ్చె కనబడలేదు.
ఎవరో ఎత్తుకెళ్లారు.
ప్రపంచంలో
తనకంటే దరిద్రులు
ఉన్నారని అర్థమైపోయింది.
తృప్తిగా నిద్రలోకి
జారుకున్నాడు..
బిచ్చగాడు.



## ఐ లవ్ యూ

అతను
లక్ష అబద్ధాలు
చెప్పినా భరించింది.
ఆ ఒక్క అబద్ధాన్ని
మాత్రం తట్టుకోలేక
పోయింది..
'ఐ లవ్ యూ'.